# "కల్యాణ రేఖలు"

రచన :
శ్రీ నానువాల రాజగోపాల్.

(గతసంచిక తరువాయి)

వ్యోత్రంపైన అన్నవరం మంత్రిగారి ఆస్తి అంతస్తులు పెరిగాయి. ఆ ఊరికేగాక చుట్టుప్రక్కల గ్రామాలన్నింటికిదొరగారై పోయారు. పెద్ద మెజారిటీతో M.L.A. అయిపోయారు. ధనాన్ని సామాన్యుడి కివ్వదలచుకోలేదు. ఆతనిదృష్టి డాక్టర్లు, ఇంజనీర్లు, పెద్ద ఆఫీసర్లపై పడింది. కలెక్టర్లు, పోలీస్ ఆఫీసర్లకై అన్వేషణ ప్రారంభించారు 50 లక్షలకి పాట పెట్టాడు.

ధనం రథంలో వచ్చి కూర్చొనేది పెళ్ళిచూపులకి. వచ్చిన పెళ్ళికొడుకులకు మూర్ఛపోయినంత పనయేది. అలా కాలప్రవాహంలో ధనానికి నాలుగు పదులు నిండేయి.

ఎవరో అబ్బాయి B E. పాసయి ఇంజనీరు చేస్తున్నాడట. ఆ అబ్బాయికి 15 లక్షల కట్నం ఇస్తున్నారనే దుర్వార్త సుందరమ్మ చెవినపడింది. అంతే! ఆ స్థాయికి తన కొడుకుని తీసుకుపోయి - అప్పుడే తిరిగి పెళ్ళిప్రయత్నాలు చేసుకోవచ్చుననే గట్టి నిర్ణయాన్ని తీసుకుని, లింగం వివాహ ప్రయత్నాన్ని కొంతకాలానికి వాయిదా వేసింది సుందరమ్మ.

తల్లిగారి కోర్కెని శిరసావహించి, లింగం ప్రభుత్వం వారు కల్పించిన విద్యాసదుపాయములలో ఒకటైన నైట్ కాలేజీలలో చేరిపోయి రాత్రనక-పగలనక కష్టపడి చదివి, తనకున్న పరిమితమైనటువంటి విజ్ఞానంతో, అత్తెసరు మార్కులతో ఉత్తీర్ణుడయి B. E. పట్టాన్ని పట్టుకొని విశ్వవిద్యాలయం నుండి బయట పడ్డాడు.

ఎప్పుడయితే సుందరమ్మ తన కుమారుని పెండ్లి విషయంలో పెట్టిన షరతులు, నిబంధనలు, సవరణలు, లేట్లు వట్టివి చూచి - ఇక ఎట్టి పరిస్థితులలోనూ సుందరమ్మ తన నిర్ణయాన్ని మార్చుకొనేది లేదు అని తెలుసుకొన్నాక, భర్త విజయభూపతిగారు గుండె ఆగి మరణించారు.

ప్రమోషన్ విషయంలో B. E. పట్టా లేదు అని బ్రేకులు వేసే అడ్మినిస్ట్రేషన్‌కి తన B E. డిగ్రీ సమర్పించి - తనొక "కొండ క్రావు"ని అని మరొకసారి అప్లికేషన్‌లో గుర్తుచేసి, ఎటువంటి స్పీడ్ బ్రేకర్స్ అవరోధాలు లేని ప్రమోషన్ అనే రహదారిలో ప్రయాణం చేసి, చివరికి గమ్యాన్ని చేరి ఇంజనీరుగా అడ్మినిస్ట్రేషన్ చేత సత్కరింపబడ్డాడు.

ఈ 20 సంవత్సరాల "వధువుల అన్వేషణ" అనే భీషణ సంగ్రామంలో పోరాడి కొంతమంది పెళ్ళిళ్ళ పేరయ్యలు అశువులు బాసారు. ఇక పోతే ఒకరో, యిద్దరో మిగిలారు. లింగాన్ని ఒక ఇంటివాడిని చేయాలనే దృక్పథంతో లింగం పెళ్ళి చూడకుండానే అక్క, బావ చనిపోయారు.

* * *

పార్వతమ్మగారు సూడిదలు పంచుతూ అన్నవరం మంత్రిగారింటికి వచ్చింది. "ఏమిటమ్మా విశేషం?" అని మంత్రిగారడిగారు.

"మా శాంత కూతురుకి 8వ నెలండి అన్నయ్యగారూ!" అంది

"అలాగా - సంతోషం...." అన్నారు మంత్రిగారు. "అన్నట్లు శాంతంటే?" మళ్ళీ అడిగారు.

"అదేమిటి అలా అడుగుతారు. మన ధనం తోటిది శాంత. అది ఇప్పుడు అమ్మమ్మ కాబోతుంది!" అని సంతోషంగా నవ్వింది. మంత్రిగారికి మాత్రం నెత్తిమీద ఎవరో సుత్తితో కొట్టినట్లయింది. తిరిగి పునఃప్రారంభమయ్యాయి.

లింగం పెళ్ళి ప్రయత్నాలు - కొన్ని సంవత్సరాల క్రిందట సుందరమ్మగారు అభిప్రాయ పడినట్లు 15 లక్షల కట్నం యిస్తామని వచ్చారు. కాని సుందరమ్మ ససేమిరా ఒప్పుకోలేదు. కారణం ఏమిటంటే కొన్ని సంవత్సరాల క్రితం అప్పటి మార్కెట్ రేటు. ఇప్పుడు కాలంతోపాటు ఎన్నో మార్పులు వచ్చాయి. ధరలు పెరిగాయి. కరువు పెరిగింది. బ్లాక్‌మార్కెట్ పెరిగింది. నల్లధనం పెరిగింది. ప్రభుత్వోద్యోగుల D. A. లు పెరిగాయి; జీతాలు పెరిగాయి అని ఆర్థిక శాస్త్రాన్నంతటినీ ఒక్కసారి వల్లించి - దాని ప్రకారమే కట్నాల రేటు 30 లక్షలు అని తేల్చి పారేసింది. దీనిలో చిన్న సవరణ కూడా చేసింది సుందరమ్మ. అదేమిటంటే పిల్లకి తోడు-నీడ అంటే అన్నదమ్ములు గాని, అక్క చెల్లెళ్ళు గాని లేకపోతే - పిల్ల ఏకైక పుత్రిక అయి వుంటే - నగదు రూపంలో తక్కువయినా పరవాలేదన్నది ఉదార స్వభావురాలయిన సుందరమ్మ, పెళ్ళిళ్ళ పేరయ్యల ఫీజు కూడా పెంచింది.

వెంటనే ఒక కోటీశ్వరుని కూతుర్ని తీసుకొని వచ్చాడు పెళ్ళిళ్ళ శాస్త్రి.

ఒక్కతే కూతురు. తోబుట్టువులు లేరు. కోటి రూపాయల ఆస్తికి వారసురాలు. సుందరమ్మ 'సరే' అంది. లింగం పిల్లని చూచాడు. ముఖం బాగానే వుంది. కాని వచ్చిన చిక్కేమిటంటే - పోలియో వచ్చి కాలు వంకర తిరిగింది. అంతే! ఆలోచనలో పడిపోయారు తల్లీ కొడుకులు. ఆ విధంగా లింగం పెళ్ళి వెనక్కి వెళ్తూనేయుంది.

"అదేమిటి అలా చూస్తావు, సుందరమ్మ వదినా! ఈ పిల్లా దెవరనుకొన్నావు? మా కాముడి కూతురు కొడుకు. మా కాముడు, మీ లింగం చిన్నప్పుడు ఆడుకొనేవారు గుర్తుందా?" అన్నది వెంకటనరసమ్మ.

ఆ మాట వినగానే సుందరమ్మని ఎవరో కొరడాతో కొట్టినట్లయింది. "అలాగా!" అని చిన్న చిరునవ్వు నవ్వేసింది ఏడవలేక.

లింగానికి నలభై అయిదు నిండాయి. సూపరెండెంట్ ఇంజనీరుగా ప్రమోటయాడు. ప్రతీసారి నాలుగేసి మెట్లు చొప్పున దాటేస్తున్నాడు ప్రమోషన్ లిస్టులో. అసలు ఇతడు రిటైరయేసరికి - తన ప్రమోషన్‌కి సరైన మెట్టుంటుందా అన్న సందేహం వచ్చేసింది, చాలా మందికి. అంతే అలా దాటేసుకొచ్చేస్తున్నాడు ప్రమోషన్ మెట్లని. కాని లింగానికి మునుపటి మాదిరిగా సంబంధాలు రావడం మానేశాయి. సుందరమ్మ యింటిగుమ్మం తొక్కడానికి విముఖత చూపిస్తున్నారు. ఇక తన కొడుక్కి కల్యాణరేఖ లేదేమో అన్న బెంగతో సుందరమ్మ మంచం పట్టేసింది. తన కొడుకు పెళ్ళి కళ్ళార చూసే భాగ్యం లేకపోతున్నది - అనే మనోవ్యాధితో తనువును చాలించింది సుందరమ్మ.


* * *

ఇండియాలో తన హోదాకి సరితూగే సంబంధం దొరకదనే నిర్ణయానికి వచ్చేసిన తరువాత, అన్నవరం మంత్రిగారి దృష్టి విదేశాలపై పడింది. వెంటనే నిపుణులయినటువంటి పెళ్ళిళ్ళ పేరయ్యలను రప్పించి ప్రపంచం నలుమూలలకు పంపించారు. విదేశాల నుండి తరలి వచ్చారు పెళ్ళికొడుకులు. ధనాన్ని చూడడానికి విదేశాల నుండి వచ్చిన పెళ్ళికొడుకులకి ఒక సందేహం వచ్చింది అన్నవరం మంత్రిగారు ఏశాఖను నిర్వహిస్తున్నారని! మరొక విధంగా కూడా వూహించారు. ఈ మధ్య M. L. A. లందరూ పదవులకోసం కుమ్ములాడుకొంటున్న సమయంలో అందరికీ పదవులనిచ్చి సంతృప్తిపరచాలనే ఉద్దేశంతో ఒక్కొక్క కొండకి ఒక్కొక్క మంత్రిని వేసి వుండవచ్చని!'

అన్నవరం మంత్రిగారి అసలు పేరు అన్నవరం. మంత్రిగారి విస్తరణలో నెల రోజుల మంత్రిపదవి నలంకరించి - బర్తరఫ్ అయిపోయారు. పదవి పోయినా ప్రజలకి ఆయన మీదున్న అభిమానం పోక 'అన్నవరం మంత్రిగారు' అన్న పేరును మాత్రం సుస్థిరం చేసేశారు. ఇప్పటికీ ఆయన్ని 'అన్నవరం మంత్రిగార'నే పిలుస్తుంటారు.

* * *

చీఫ్ ఇంజనీర్‌గారి ఇన్‌స్పెక్షన్ అని అన్నవరంగారు భారీ ఏర్పాట్లు చేశారు. DCE గారికి గెస్టవుస్ ఏర్పాట్లు చేశారు. అన్నవరంగారు ఆయన్ని స్వయంగా కలుసుకొని, కావలసినవన్నీ స్వయంగా చూడటం మొదలు పెట్టారు.

జుపిటర్ వారి అత్యుత్తమమైన తయారింపులు!

• జుపిటర్ ఫైన్ • వెస్టన్ • షోర్
• కూల్ టెక్స్ • విజయ్ • కాస్‌మో

మీరు బనియన్లు కొనే ముందు "జుపిటర్" మార్కు వున్నదా అని చూచి కొనండి.

హైదరాబాదు - సికిందరాబాదు మినహా అన్ని చోట్లలో ఏజెంట్లు కావలెను.


—— తయారించువారు ——

Grams : JUPITER Phone : 20670

**Jupiter Knitting Company**

Lakshminagar Main Road,

TIRUPUR - 638 602.



సురేష్ ప్రొడక్షన్స్ వారి "కథానాయకుడు" చిత్రంలో బాలకృష్ణ, శారద, చంద్రమోహన్.

మాటల మధ్యలో అడిగారు "ఒక్కరేవచ్చారు భార్యా పిల్లల్ని తీసుకు రాలేదే"మని.

"అబ్బే నాకింకా వివాహం కాలేదండీ !" అన్నారు DCE గారు.

ఆలోచనలో పడిపోయారు అన్నవరంగారు. పేరు M. K. లింగం అని తెలుసుకొన్నారు. అంతే! 20 సంవత్సరాలు వెనక్కి వెళ్ళారు. ఆశ్చర్యం! ఆయన ఊహించినదే కరెక్ట్. ఆ రోజుల్లో లేటు సుందరమ్మగారు - తన కుమారుడైన ప్రస్తుతం M. K. లింగంగారు యిద్దరూ కలసి ధనాన్ని చూడడానికి వచ్చారు. ధనాన్ని చేసుకుంటానని ఆమె ఎంతో ప్రాధేయపడింది. కాని అన్నవరంగారు యిష్ట పడలేదు. పంచాయతీబోర్డు ప్రెసిడెంట్ కూతుర్ని బోడి LCE గాడి కివ్వాలా ! కనీసం వుండడానికి స్వంత యిల్లు కూడా లేనివాడు నాకు అల్లుడు కావడమా ! అసలు నా కూతుర్ని అడగడానికి వీళ్ళకెంత ధైర్యం ? అని ప్రత్యక్షంగా సుందరమ్మ మొహం మీద అనకపోయినా పరోక్షంగా బంధువుల మధ్య అన్నారు అన్నవరంగారు. ఆ అవమానాన్ని భరించలేక తల్లీ కొడుకులు తిరిగి వచ్చేశారు.

* * *

DCE గారి క్యాంపు పది రోజులని తెలుసుకొన్నాక అన్నవరంగారు కాస్త చొరవ తీసుకొన్నారు. "అయ్యా! తమరు గెస్టుహవుస్‌లో వుండనవసరం లేదు. ఈ వున్న కాస్త రోజులు మా ఇంట్లోనే వుండండి. మనం-మనం కావలసిన వాళ్ళం అనడం మొదలు పెట్టారు. కాని లింగం ఒప్పుకోలేదు. కొంచెం-కొంచెం గుర్తుకు వాస్తోంది లింగానికి. మాటల మధ్యలో అడిగాడు అన్నవరాన్ని మీ అల్లుడుగారేం చేస్తున్నారని.

"అబ్బే, మా అమ్మాయి కింకా పెళ్ళి కాలేదు." అని లింగం మొహంలోకి చూశారు అన్నవరంగారు.

ఏదో సంతృప్తి గోచరించింది అతని ముఖంలో - అన్నవరంగారికి.

లింగం పట్ల అన్నవరానికి అనురాగం, ఆప్యాయత పెరిగిపోయింది. రకరకాల వంటకాలతో విందు భోజనం. ఇంటి అల్లునిలా చూడటం మొదలు పెట్టారు.

* * *

వరదలకి పడిపోయిన బ్రిడ్జీలను, కొట్టుకు పోయిన రోడ్లను, కూలిపోయిన భవనాలను తిలకిస్తున్నారు. DCE గారు ఎలా పడిపోయాయి ? ఎందుకు పడిపోయాయి ? అసలు లోపం ఏమిటి ? దానికి ఏం చేయాలి ? అది ఆయన ఇన్‌స్పెక్షన్ సారాంశం.

అన్నవరంగారు లింగానికి రోజు రోజుకి దగ్గరవుతున్నారు. ఆప్యాయత పెరిగింది. పెళ్ళి సంగతులు దొర్లాయి. మధ్యవర్తులు లింగాన్ని ఒప్పించారు. కల్యాణ రేఖలు కలిశాయి ఇప్పటికి.

(సమాప్తం)